ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేది: 09.09.2026 సమయం: 07.05 గంటలు

ముఖ్యాంశాలు

**1.** చిప్స్ నుంచి షిప్స్ వరకు భారత్ తన తయారీ భవిష్యత్తును స్వయంగా నిర్మిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు.

2. కష్టకాలంలో శ్రీలంకకు భారత్ ఎప్పుడూ అండగా ఉంటుందని కేంద్ర రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు.

3. 2036లో భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే లక్ష్యంగా క్రీడా రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడాశాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్య తెలిపారు.

4. ప్రపంచ విలు విద్య పారా సిరీస్ పోటీల్లో భారత క్రీడాకారులు ఈ రోజు జరిగే పలు విభాగాల్లో స్వర్ణ, కాంస్య పతకాల కోసం పోటీ పడనున్నారు.

---

**EVE. PM-GUJARAT PROJECTS**

చిప్స్ నుంచి షిప్స్ వరకు భారత్ తన తయారీ భవిష్యత్తును స్వయంగా నిర్మిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. గుజరాత్ వడోదరాలో 35 వేల కోట్ల రూపాయల విలువ చేసే పలు అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవాలు శంకుస్థాపనలు చేశారు. వెస్ట్రన్ డెడికేటెడ్ ఫ్రైట్ కారిడార్ లోని మూడు కీలక విభాగాలను జాతికి అంకితం ఇచ్చారు. అనంతరం ఏర్పాటైన భారీ బహిరంగ సభను ఉద్దేశించి ప్రధాని ప్రసంగిస్తూ .. దేశ రవాణా , లాజిస్టిక్స్ వ్యవస్థల్లో శరవేగంగా మార్పులు చోటు చేసుకున్నాయని, 2 వేల 8 వందల కిలోమీటర్ల మేర విస్తరించిన ఈ కారిడార్ పనులు పూర్తి కావడం 21 దశాబ్ది భారత్ కు గర్వకారణమైన అంశమని, దేశంలో మారుతున్న పని సంస్కృతికి ఇది నిదర్శనమని తెలిపారు.

బైట్: ప్రధాని మోదీ

సౌర, అణు, పవన రంగాలతో పాటు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ వంటి భవిష్యత్తు పరిశ్రమలకు అవసరమైన ఇంధన వ్యవస్థను ప్రభుత్వం ఏర్పాటు చేస్తోందన్నారు. ఇండియన్ రైల్వే నెట్‌వర్క్ లో 50 వేలకు పైగా ఆధునిక కోచ్‌లు, 2 లక్షల 50 వేల వ్యాగన్లు చేరాయని, దేశంలోనే అత్యాధునిక రైలు, మెట్రో కోచ్‌లు తయారవుతున్నాయని మోదీ తెలిపారు. గుజరాత్, మధ్యప్రదేశ్ లో 9 వేల 700 కోట్ల రూపాయలతో రైల్వే ప్రాజెక్టులకు, 1,780 కోట్ల రూపాయలతో జాతీయ రహదారి ప్రాజెక్టులకు శంకుస్థాపన చేశారు. కడానా డ్యామ్‌పై 110 మెగావాట్ల ఫ్లోటింగ్ సోలార్ ప్లాంట్, పీఎంఏపై ఇళ్లను మోదీ ప్రారంభించారు.

NSD

**భారత్ ఫిన్‌టెక్**

భారత్ ఫిన్‌టెక్ రంగం అద్భుత విజయాలు సాధిస్తోందని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ కొనియాడారు. ముంబైలో జరిగిన గ్లోబల్ ఫిన్‌టెక్ ఫెస్ట్ 2026 ను ప్రారంభించిన ప్రధానమంత్రి దేశ డిజిటల్ విప్లవంలో యూపీఐ కీలక పాత్ర పోషించిందని చెప్పారు. ఆగస్టు నెలలోనే దేశంలో **24 బిలియన్లకు పైగా** యూపీఐ లావాదేవీలు జరగడం ఈ విజయానికి నిదర్శనమన్నారు. సాంకేతిక సాధికారత ద్వారా ఆర్థిక సమానత్వాన్ని సాధించడంలో యూపీఐ ఒక అద్భుత సాధనంగా మారిందని తెలిపారు. సాంప్రదాయ బ్యాంకింగ్ వ్యవస్థలు సైతం చేరుకోలేని ప్రాంతాలకు యూపీఐ సేవలు విస్తరించాయని మోదీ అన్నారు. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా **11 దేశాలలో** యూపీఐ సేవలు అందుబాటులోకి వచ్చాయని , సింగపూర్‌తో ఇప్పటికే అమలవుతున్న పద్ధతిలో ఇతర దేశాల చెల్లింపు వ్యవస్థలతో యూపీఐని అనుసంధానించాలని పిలుపునిచ్చారు. ప్రవాస భారతీయ**లు** ఎక్కువగా నివసించే దేశాలతో ఈ అనుసంధానం ద్వారా విదేశీ మారకపు లావాదేవీల ఖర్చులు తగ్గుతాయని, స్వదేశంలో ఉన్న కుటుంబాలకు డబ్బులు సులభంగా , వేగంగా అందుతాయని మోదీ స్పష్టం చేశారు.

బైట్: ప్రధాని మోదీ

NSD

**RAJNATH LANKA IND DIASPORA**

కష్టకాలంలో శ్రీలంకకు భారత్ ఎప్పుడూ అండగా ఉంటుందని రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ స్పష్టం చేశారు. మూడు రోజుల పర్యటనలో భాగంగా కొలంబో చేరుకున్న ఆయన , అక్కడ ప్రవాస భారతీయులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య ఉన్న చారిత్రక , సాంస్కృతిక బంధాలను కొనియాడారు. భారత్-శ్రీలంక సంబంధాలకు ప్రవాస భారతీయులే వారధిలా నిలుస్తున్నారని తెలిపారు. ప్రపంచంలోనే అత్యంత వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థల్లో భారత్ ఒకటని , గ్లోబల్ వృద్ధికి 16 శాతానికి పైగా తోడ్పడుతోందని చెప్పారు. 2014తో పోలిస్తే ఎగుమతులు భారీగా పెరిగాయని , మొబైల్ తయారీలో భారత్ ప్రపంచంలోనే రెండో స్థానంలో నిలిచిందని తెలిపారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో అంతర్జాతీయ వేదికలపై భారత్ గళానికి ప్రపంచం గుర్తింపునిస్తోందని పేర్కొన్నారు.కాగా , శ్రీలంక చేరుకున్న రక్షణ మంత్రికి బండారునాయకె అంతర్జాతీయ విమానాశ్రయంలో ఆ దేశ రక్షణ ఉప మంత్రి అరుణ జయశేఖర ఘన స్వాగతం పలికారు.

NSD

**MANDAVIYA - ASIAN GAMES 2026**

2036లో భారత్‌లో ఒలింపిక్స్ నిర్వహించడమే లక్ష్యంగా క్రీడా రంగాన్ని అభివృద్ధి చేస్తున్నామని కేంద్ర యువజన వ్యవహారాలు , క్రీడాశాఖ మంత్రి డాక్టర్ మన్సుఖ్ మాండవ్య తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన ఒక ప్రత్యేక కార్యక్రమంలోమంత్రి మాండవ్య మాట్లాడుతూ.. ఒత్తిడిని విజయాలుగా మలచుకోవాలని , ప్రత్యర్థులను అవకాశాలుగా భావించి పతకాలు సాధించాలని పిలుపునిచ్చారు.. ఈ పదేళ్ల ప్రణాళికలో భాగంగా క్రీడా మౌలిక వసతుల 36 వేల కోట్లకు పైగా కేటాయించినట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో 2026 ఆసియా క్రీడల్లో పాల్గొనే భారత క్రీడాకారుల బృందానికి ఘన వీడ్కోలు లభించింది. భారత ఒలింపిక్ సంఘం అధ్యక్షురాలు పీటీ ఉష, క్రీడా కార్యదర్శి హరి రంజన్ రావు , చెఫ్ డి మిషన్ సహదేవ్ యాదవ్ తదితరులతో కలిసి మంత్రి భారత బృందం అధికారిక జెర్సీని ఆవిష్కరించారు జపాన్ వేదికగా జరగనున్న ఈ ఆసియా క్రీడల్లో పాల్గొనే 503

మంది సభ్యుల భారత బృందంలో  300 మందికి పైగా కొత్త క్రీడాకారులు ఉండటం విశేషం. ఇది భారత క్రీడా రంగంలో పెరుగుతున్న యువ ప్రతిభకు నిదర్శనమని  , గ్లాస్గోలో జరిగిన కామన్వెల్త్ క్రీడల్లో భారత్ అద్భుత ప్రదర్శన కనబరిచిందని మంత్రి  తెలిపారు.

NSD

**PMML- NEHRU PLANETARIUM**

న్యూఢిల్లీలోని ప్రధానమంత్రీ మ్యూజియం అండ్ లైబ్రరీ ఆధ్వర్యంలో అత్యాధునిక హంగులతో పునరుద్ధరించన నెహ్రూ ప్లానిటోరియం PMML ఛైర్మన్ న్రిపేంద్ర మిశ్రా నిన్న ప్రారంభించారు. శాస్త్రీయ విజ్ఞానాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడం, ఖగోళ శాస్త్రంపై అవగాహన కల్పించడం ,యువతలో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించడం ఈ ఆధునీకరణ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. ఈ సందర్భంగా PMML డైరెక్టర్ అశ్వనీ లోహాని మాట్లాడుతూ, విద్యార్థులు, యువత , సాధారణ ప్రజలకు  అవగాహన కలిగించడంలో ఈ ప్లానిటోరియం దేశంలోనే అగ్రగామిగా నిలిచిందన్నారు.ఈ నూతన ప్రాంగణంలో సందర్శకుల కోసం పలు ప్రత్యేక వసతులు కల్పించారు. **ఒక** ప్రత్యేక రీడింగ్ రూమ్-లైబ్రరీ, నూతన సాంకేతికతతో కూడిన ప్రదర్శన, ప్రొజెక్షన్ సిస్టమ్స్ , మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి వచ్చాయి.

NSD

**NEW JUDGES APPOINTED**

ఛత్తీస్‌గఢ్ హైకోర్టుకు ముగ్గురు , గౌహతి హైకోర్టుకు ఇద్దరు అదనపు న్యాయమూర్తులను నియమిస్తూ కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. ఛత్తీస్‌గఢ్ హైకోర్టులో న్యాయమూర్తులుగా ముగ్గురు జ్యుడీషియల్ అధికారులకు పదోన్నతి కల్పించారు. అలాగే గౌహతి హైకోర్టుకు ఒక న్యాయవాది , మరో జ్యుడీషియల్ అధికారిని అదనపు న్యాయమూర్తులుగా నియమించారు.దేశంలోని వివిధ హైకోర్టులకు అర్హులైన జ్యుడీషియల్ అధికారులను  ,  న్యాయవాదులను న్యాయమూర్తులుగా నియమిస్తుంటారు. సాధారణంగా

హైకోర్టుల్లో అదనపు న్యాయమూర్తులను రెండేళ్ల కాలపరిమితితో నియమిస్తారు. వారి పనితీరును బట్టి తదనంతరం వారిని శాశ్వత న్యాయమూర్తులుగా పదోన్నతి కల్పిస్తారు.

NSD

**IRAN - US CONFLICT**

అమెరికా, ఇరాన్ మధ్య దాడులు తీవ్రం కావడంతో పశ్చిమాసియాలో ఉద్రిక్తతలు పెరిగాయి. అమెరికా యుద్ధనౌకపై IRGC దాడులకు యత్నించిందని ఆరోపించిన వాషింగ్టన్.. ఇరాన్‌కు చెందిన ఐదు ముడిచమురు ట్యాంకర్లను ధ్వంసం చేసింది. దీనికి ప్రతిగా ఇరాన్ జోర్డాన్‌లోని అమెరికా లక్ష్యాలపై క్షిపణులతో దాడికి దిగింది.గత రెండు రోజులుగా అమెరికా యుద్ధనౌకను లక్ష్యంగా చేసుకుని ఇరాన్ బాలిస్టిక్ క్షిపణులతో దాడికి యత్నించిందని యూఎస్ సెంట్రల్ కమాండ్ తెలిపింది. మరోవైపు , బహ్రెయిన్, కువైట్ ఓడరేవుల సమీపంలోని ట్యాంకర్లపై ప్రతీకారం తీర్చుకుంటామని IRGC హెచ్చరించింది. ఓడరేవులు ,లంగరు వేసి ఉన్న నౌకల సిబ్బంది వెంటనే ఓడలను విడిచిపెట్టి వెళ్లిపోవాలని హెచ్చరించడం తో ఈ పరిణామాలు యుద్ధ భయాలను పెంచుతున్నాయి.

NSD

**EVE - IMD WEATHER**

దేశంలోని పలు ప్రాంతాల్లోఈ రోజు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని భారత వాతావరణ శాఖ హెచ్చరించింది. అరుణాచల్ ప్రదేశ్, అస్సోం, మేఘాలయ, మణిపూర్, మిజోరం, త్రిపుర, బిహార్, గంగాటిక్ పశ్చిమ బెంగాల్, జార్ఖండ్, నాగాలాండ్ , ఒడిశా రాష్ట్రాల్లో భారీ వర్షాలు పడే అవకాశం ఉందని తెలిపింది. .అలాగే, అండమాన్ నికోబార్ దీవులు, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, పుదుచ్చేరి, కారైకాల్ ప్రాంతాల్లో ఉరుములు, మెరుపులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు కురిసే అవకాశం ఉందని IMD తెలిపింది. **హిమాచల్ ప్రదేశ్, గుజరాత్, మహారాష్ట్ర లో** రానున్న మూడు నుంచి నాలుగు రోజుల పాటు ఉరుములు, మెరుపులతో కూడిన వర్షాలు కురుస్తాయని అంచనా వేసింది.

NSD

**WORLD PARA ARCHERY**

అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ప్రపంచ విలు విద్య పారా సిరీస్‌లో భారత క్రీడాకారులు పలు విభాగాలలో స్వర్ణ, కాంస్య పతకాల కోసం పోటీ పడనున్నారు. ఈరోజు జరిగే మ్యాచ్‌లలో భారత్ పలు పతకాలు గెలుచుకునే అవకాశం ఉంది. పారా రికర్వ్ మిక్స్డ్ టీమ్ స్వర్ణ పతక పోరులో భారత్ నుంచి భావన, హర్విందర్ సింగ్ జోడీ చైనాకు చెందిన లియాంగ్ కియురాంగ్, జియా లీలతో తలపడతారు. అలాగే పారా కాంపౌండ్ మహిళల వ్యక్తిగత ఫైనల్‌లో ఆర్చర్ శీతల్ దేవి, కజకిస్తాన్‌కు చెందిన ఐజాడా సెడాన్‌తో స్వర్ణం కోసం పోటీ పడతారు. మరోవైపు శీతల్ దేవి, తోమన్ కుమార్‌తో కలిసి పారా కాంపౌండ్ మిక్స్డ్ టీమ్ కాంస్య పతక పోరులో ఇరాక్ జంటతో తలపడతారు. పారా రికర్వ్ మహిళల కాంస్య పతక పోరులో రాజశ్రీ ధన్‌రాజ్ రాథోడ్, భావన మధ్య పోరు జరగనుండటంతో భారత్‌కు పతకం ఖాయమైంది. ఇక పారా కాంపౌండ్ మహిళల కాంస్య పతక మ్యాచ్‌లో సరిత... చైనాకు చెందిన వాంగ్ హుయిటింగ్‌తో, పురుషుల విభాగంలో తోమన్ కుమార్... ఇరాక్‌కు చెందిన అబ్బాస్ కాదిమ్‌తో పోటీ పడతారు.

NSD

**US-OPEN**

యూఎస్ ఓపెన్ టెన్నిస్ టోర్నమెంట్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ , టాప్ సీడ్ అర్యనా సబలెంక మహిళల సింగిల్స్ సెమీఫైనల్‌స్ లోకి ప్రవేశించారు. నిన్న జరిగిన క్వార్టర్ ఫైనల్ మ్యాచ్‌లో చెక్ రిపబ్లిక్‌కు చెందిన ఆరో సీడ్ లిండా నోస్కోవాపై 7-6, 3-6, 7-6 తేడాతో సబలెంక విజయం సాధించారు. మరోవైపు పురుషుల సింగిల్స్ విభాగంలో 11వ సీడ్ ఫ్రాన్సెస్ టియాఫో సెమీస్‌కు చేరుకున్నారు.

NSD

---

**SKS** **NP-II** **08.09.2026**

**RAJNATH LANKA IND DIASPORA**

Defence Minister Rajnath Singh today said that India will always stand firmly with Sri Lanka in times of crisis, underlining that the relationship between the two countries is based on shared history, culture and faith. Singh, who arrived in Colombo today on

his maiden three-day visit to hold talks with Sri Lanka's top leadership, made the remarks during an interaction with the Indian diaspora. India will always stand firmly with Sri Lanka whenever the island nation faces a crisis, Singh said. He said both nations share close cultural and civilisational ties, which have provided a strong foundation for the growth of the bilateral relationship. Describing the Indian diaspora as a 'Sethu' (bridge) between India and Sri Lanka, Singh said it plays a crucial role in strengthening friendship between the two nations. In his address, Singh highlighted India's rapid economic transformation, saying the country is among the fastest-growing major economies in the world and contributes more than 16 per cent to global growth. Noting that India's economy grew at 7.8 per cent in the first quarter of 2026-27 amid global economic challenges, Singh said the value of India's goods and services exports has increased from Rs 45 lakh crore in 2014 to Rs 79 lakh crore in 2025-26. India has also emerged as the world's second-largest mobile phone manufacturer, with the number of manufacturing units increasing from just two in 2014 to more than 300 today, he said. Singh pointed out that India has concluded trade deals with 38 countries over the last 12 years, including Free Trade Agreements (FTA) with eight major nations. Referring to the India-European Union FTA as the 'Mother of All Deals', he said the agreement opens access to the massive EU market and reflects India's growing diplomatic and economic capabilities. Singh credited Prime Minister Narendra Modi for the significant rise in India's global credibility, saying that compared to 12 years ago, the world today listens when India speaks on the international stage.

Singh, who is leading a high-level delegation comprising senior officials from the

ministries of defence and external affairs, was received at the Bandaranaike International Airport by Sri Lanka's Deputy Minister of Defence Maj Gen (Retd) Aruna Jayasekara.<>

**PTI/2239 HRS**

**BS EP-I 08.09.2026**

**EVE. PM-GUJARAT PROJECTS**

**Prime Minister Narendra Modi today said that from chips to ships, India is now building a new manufacturing future. He said that a complete, self-reliant supply chain is being forged within the country, spanning high-tech electronics to heavy maritime shipping. The Prime Minister dedicated to the nation various development initiatives worth over 35 thousand crore rupees in Vadodara. The Prime Minister dedicated to the nation three key sections of the Western Dedicated Freight Corridor marking the full completion and operationalization of the Freight Corridor network.**

**Prime Minister Modi highlighted the rapid transformation of country's transport and logistics sector, calling the completion of over two thousand 800 kilometers of Dedicated Freight Corridors a historic achievement for 21st-century India and a testament to the nation's changing work culture.**

**(S/B- PM MODI)**

**Emphasizing the operational impact, the Prime Minister said that separating freight traffic from passenger lines has drastically improved**

**efficiency. He underlined that this massive reduction in travel time is driving substantial fuel savings, lowering environmental impact, and establishing a faster, cleaner supply chain for the entire nation.**

**BYTE PM MODI**

**Mr Modi also added that India's youth are witnessing government thrust across solar, nuclear, and wind energy sectors. Emphasizing the future of technology, the Prime Minister remarked that as upcoming industries including Artificial Intelligence will be entirely power-driven, government is focussing on establishing a robust, multi-sectoral energy ecosystem to powering India’s future growth.**

**The Prime Minister emphasized that India has emerged as a global manufacturing hub, now producing its own advanced train and metro coaches. He noted that over 50 thousand modern railway coaches and two point five lakh wagons have been added to the Indian Railways network.**

**During the programme, The Prime Minister also flagged off freight train services from New Sanand, New Makarpura, New Umbergaon, and New JNPT, along with a new passenger train service between Tanda Road and Vadodara, connecting remote tribal regions of Alirajpur to the national rail grid. Mr Modi also laid the foundation stone for three railway expansion projects worth over 9,700 crore rupees and three National Highway projects costing around one thousand 780 crore rupees to ease congestion and boost connectivity across Gujarat and Madhya Pradesh. He also launched various**

**civic and infrastructure projects of Gujarat Government worth two thousand 600 crore, including a 110 Megawatt floating solar plant at Kadana Dam and PMAY housing units.**

**<><><>**

**APARNA DESAI-KHUNT/AHMEDABAD/MAIL/2006**

**BS EP-I 08.09.2026**

**EVE - IMD WEATHER**

India Meteorological Department (IMD) has forecast heavy rainfall over Arunachal Pradesh, Assam, Meghalaya, Manipur, Mizoram, Tripura Bihar, Gangetic West Bengal, Jharkhand, Nagaland, and Odisha tomorrow. IMD has said that thunderstorms accompanied with lightning and gusty Andaman and Nicobar Islands, Andhra Pradesh and Tamil Nadu Puducherry and Karaikal for tomorrow. Meanwhile, Himachal Pradesh, Guajarat and Maharshta are expected to witness rainfall accompanied with thunderstorms and lightning for the next three to four days. IMD has also predicted hot and humid weather conditions over Coastal Andhra Pradesh, Kerala and Mahe tomorrow.

**<><>NITIKA/SUPARNA/1953 HRS**

**SKS NP-II 08.09.2026**

**NEW JUDGES APPOINTED**

Three judges were appointed to the Chhattisgarh High Court and two additional judges to the Gauhati High Court today. According to the Union law ministry, three judicial officers have been elevated as judges of the Chhattisgarh High Court. In the Gauhati High Court, one advocate and one judicial officer were appointed additional judges. Judicial officers and advocates are appointed judges in high courts. Additional judges are usually appointed for a period of two years before being elevated as judges,

or what is commonly called permanent judges.<>

**PTI/2331 HRS**

**SHUKLA MP-II 09.09.2026**

**IRAN - US CONFLICT**

Tensions across West Asia have escalated sharply as the United States and Iran continue to exchange strikes, raising fears of a wider regional conflict. The United States said its military destroyed five Iranian crude-oil tankers following what Washington described as attacks by Iran's Islamic Revolutionary Guard Corps (IRGC) on a US warship over the past two days. Iran, in retaliation, launched missiles toward US targets in Jordan. US Central Command said in a social media post that the strikes came in response to two Iranian attempts over the previous two days to target the US warship with ballistic missiles. It said the Iranian vessels destroyed in the operation included the Kivik, Charminar, Horizon 1 and Riesco in the Gulf of Oman. Meanwhile, Addressing the crew of maritime vessels in neighbouring ports, the Islamic Revolutionary Guard Corps (IRGC) vowed retaliation against tankers near Bahraini and Kuwaiti ports. It urged tanker crews to immediately leave vessels located either at anchor or inside ports, warning that the ships could be targeted.

**RUPESH/ANI/PTI/0512**

**SHUKLA MP-I 09.09.2026**

**MANDAVIYA - ASIAN GAMES 2026**

The Indian contingent for the Asian Games 2026 received a grand send-off in New Delhi yesterday in the presence of Youth Affairs and Sports Minister Dr. Mansukh Mandaviya. Dr. Mandaviya, along with Indian Olympic Association President P T Usha, Sports Secretary Hari Ranjan Rao, and Chef de Mission Sahdev Yadav, unveiled the official jersey of the Indian contingent in the presence of athletes and support staff.

Addressing the gathering, Dr. Mandaviya urged Indian athletes to turn pressure into performance, view opponents as opportunities and transform those opportunities

into achievements. Highlighting Prime Minister Narendra Modi's vision for Indian sports, he said the Government has created new pathways for athletes to compete and excel at the global level. Dr Mandaviya also highlighted the growing depth of Indian sport and the emergence of young talent. He said that out of the 503 member contingent, more than three hundred athletes are first-time participants at the Asian Games. Applauding India’s performance at the Commonwealth Games 2026 in Glasgow, the Union Minister said at the last Commonwealth Games, India won 13 gold medals and this time the tally has improved by more than 35 per cent. He said the target is to establish India firmly on the world sporting stage by 2036, when the country aims to host the Olympic Games. He added that this ten-year plan includes an allocation of more than 36 thousand crore rupees for improving sports infrastructure.

The Ministry of Youth Affairs and Sports informed that the Asian Games 2026 will be held in Japan, where the Indian contingent will compete across multiple sporting disciplines. The 503 member contingent includes athletes and support staff, with more than three hundred athletes set to make their debut at the Asian Games, reflecting the growing depth and bench strength of Indian sport.

**CB/NITIKA/BHANU/0416**

**SHUKLA** **MP-I** **09.09.2026**

**PM - FINTECH FEST**

Praising the remarkable achievement of India's rise in fintech, Prime Minister Narendra Modi has said that the country’s Unified Payments Interface (UPI) is the undisputed champion of this success story. Inaugurating the 'Global Fintech Fest 2026' in Mumbai, Mr Modi said, this is such a massive transformation that whenever fintech is discussed, it will remain incomplete without UPI. Reiterating his core philosophy of technological empowerment, Prime Minister praised UPI as ultimate tool for financial inclusion, successfully penetrating areas ignored by traditional banking models. Prime Minister pointed out that over 24 billion UPI transactions occurred in August alone. Mr Modi it is because of this impact that French President Emmanuel Macron said that UPI

is not just a tech story, it is a civilizational story. Highlighting the global expansion of India's flagship digital payment system, Prime Minister said that UPI is now live in 11 countries, turning what was once unimaginable into an everyday reality for international payments. Outlining the next strategic phase for international digital payments, Mr Modi emphasized the urgent need to integrate UPI with the domestic payment systems of partner countries, mirroring the seamless cross-border connectivity already established with Singapore. He directed stakeholders to actively link financial networks wherever large Indian populations reside or extensive trade occurs. Emphasizing the economic benefits for the diaspora, PM Modi pointed out that reducing transaction costs for the world's largest remittance-sending population is a critical priority. He explained that integrating digital payment systems globally would significantly accelerate the transfer of funds to families back home.

**IANS/CB/0545**

**SHUKLA** **MP-II** **09.09.2026**

**WORLD PARA ARCHERY**

Indian para archers will be in the hunt for multiple medals at the World Archery Para Series in Ahmedabad today, as they compete in several gold and bronze medal matches across different events. In the Para recurve mixed team Gold medal match, India’s Bhawna and Harvinder Singh will take on China’s Liang Qiurong and Xia Lei in the final. India’s Sheetal Devi will have another opportunity to claim gold when she faces Aizada Seidan of Kazakhstan in the Para Compound Women’s individual final.

Sheetal Devi will also be in action in the Para Compound mixed team Bronze medal match, pairing with Toman Kumar against Iraq’s Sarah Al-Hameed and Abbas Kadhim. In the Para Recurve Women’s Bronze medal match, India will be assured of a medal as Rajshri Dhanraj Rathod takes on compatriot Bhawna in an all-Indian contest. India’s Sarita will face China’s Wang Huiting in the Para Compound Women’s Bronze medal match, while Toman Kumar will meet Iraq’s Abbas Kadhim in the Para Compound

Men's Bronze medal match. <><>

**RUPESH/NET/0549**

**SHUKLA** **MP-II** **09.09.2026**

**US OPEN TENNIS**

In US Open Tennis, Defending women's singles champion and top seed Aryna Sabalenka has advanced to the semifinals after overcoming sixth seed Linda Nosková of the Czech Republic in a thrilling quarterfinal. Sabalenka prevailed 7-6, 3-6, 7-6 in a tightly contested match last night.

In the men's singles, 11th seed Frances Tiafoe booked his place in the last four after defeating fellow American Alex Michelsen in a five-set thriller. Tiafoe won 5-7, 3-6, 7-5, 6-3, 7-6 in an all-American quarterfinal.

In other women's singles quarterfinals Third seed Jessica Pegula will take on 26th seed Emma Navarro in another all-American clash this morning, while fourth seed Coco Gauff will face fifth seed Mirra Andreeva of Russia today. Second seed Elena Rybakina of Kazakhstan will be up against China's Qinwen Zheng in the other quarterfinal. In the men's singles, defending champion Carlos Alcaraz of Spain will take on eighth-seeded American Ben Shelton this morning.

**RUPESH/NET/0546**